ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.
ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 సంచిక: 151 పేజీలు: 5 వెల: రూ.3/- బుధవారం 9 సెప్టెంబర్ 2026 ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# మోదీ వేదిక వద్ద తుపాకీ కలకలం


ఇద్దరు నిందితులు అరెస్టు

మోదీ ముంబయి పర్యటన నేపథ్యంలో కీలక పరిణామం

ప్రధాని పాల్గొనే వేదిక వద్ద నకిలీ పీఎంఓ ఐడీ కార్డు ఉన్న వ్యక్తి, సాయుధుడు అరెస్టు

దర్యాప్తు చేపట్టిన ముంబయి క్రైమ్‌బ్రాంచ్ అధికారులు





**ముంబయి సెప్టెంబర్ 8 (ప్రభాత ఉదయం)**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముంబయి పర్యటన నేపథ్యంలో కీలక పరిణామం జరిగింది. మోదీ పాల్గొనే కార్యక్రమం వేదిక వద్ద అనుమానస్పందంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి నకిలీ పీఎంఓ ఐడీ కార్డు, ఒక తుపాకిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనతో ప్రధాని రాకకు ముందే ముంబయిలో హై అలర్ట్ ప్రకటించారు. సోమవారం రాత్రి భద్రతా దళాలు ప్రోటోకాల్ డ్రిల్ నిర్వహిస్తుండగా ఈ ఘటన జరిగింది. మంగళవారం సాయంత్రం ముంబయిలోని బాంద్రా-కుర్లా కాంప్లెక్స్(బీకేసీ) ప్రాంతంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోదీ పాల్గొనాల్సి ఉంది. అయితే,

..మిగతా 2లో

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు
# తాతా మధు, నవీన్ సస్పెన్షన్





బీఆర్ఎస్ ఎమ్మెల్సీలపై చర్యలు తీసుకోవాలని శాసనసభలో తీర్మానం

తీర్మానాన్ని ప్రవేశపెట్టిన మంత్రి దామోదర రాజనర్సింహ

స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడమే ఇందుకు కారణం

కేసీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని తీర్మానంలో డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 8 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాజకీయాల్లో అసెంబ్లీ ఆవరణలో చోటుచేసుకున్న వివాదం మరో కీలక మలుపు తిరిగింది. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిపై శాసనమండలి సస్పెన్షన్ వేటు వేసింది. ప్రస్తుత వర్షాకాల సమావేశాలు ముగిసే వరకు ఇద్దరినీ మండలి నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రకటించారు. ఇద్దరు ఎమ్మెల్సీలను సస్పెండ్ చేయాలని మంత్రి శ్రీధర్‌బాబు శాసనమండలిలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఆ తర్వాత శాసనమండలి ఛైర్మన్ మూజువాణి పద్ధతిలో ఓటింగ్ నిర్వహించారు. తీర్మానానికి ఆమోదం లభించిన తర్వాత తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిని ప్రస్తుత సెషన్ మొత్తానికి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత మండలి సమావేశాన్ని వాయిదా వేశారు. స్పీకర్‌పై ఎమ్మెల్సీలు చేసిన వ్యాఖ్యల వ్యవహారాన్ని శాసనసభ కూడా తీవ్రంగా పరిగణించింది. తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ తీర్మానం చేసింది. తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈ తీర్మానాన్ని శాసనసభలో ప్రవేశపెట్టారు. స్పీకర్ పదవికి గౌరవం తగ్గించేలా వ్యాఖ్యలు చేయడాన్ని శాసనసభ ఖండించింది. సభా మర్యాదలకు విరుద్ధంగా వ్యవహరించడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. మహిళల ఎదుట అనుచితంగా ప్రవర్తించారనే ఆరోపణలను కూడా సభ ఖండించింది. బీఆర్ఎస్ సభ్యుల ప్రవర్తనకు ఆ పార్టీ అధినేత కేసీఆర్ బాధ్యత వహించాలని, స్పీకర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని తీర్మానంలో పేర్కొన్నారు. అసెంబ్లీ ఆమోదించిన తీర్మానాన్ని శాసనమండలి ఛైర్మన్‌కు పంపించారు. దీనిపై మండలిలో మంత్రి శ్రీధర్‌బాబు మరో తీర్మానం ప్రవేశపెట్టగా మూజువాణి ఓటింగ్ అనంతరం ఇద్దరు ఎమ్మెల్సీలపై

..మిగతా 2లో



## కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు వెళ్తుండగా
# కేటీఆర్ అరెస్ట్

ప్రజాస్వామ్యం పరిహాసమవుతోందంటూ ఆగ్రహం

ప్రజాస్వామ్యం ఎన్ని రకాలుగా పరిహాసమవుతుందో ప్రజలు గమనిస్తున్నారన్న కేటీఆర్

ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి వెయ్యి రోజులైందని విమర్శ

**హైదరాబాద్, సెప్టెంబర్ 8 (ప్రభాత ఉదయం)**

ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసం వద్ద కాంగ్రెస్ నిరసనలకు ప్రతిగా బీఆర్ఎస్ చేపట్టిన ఆందోళన, పరిస్థితిని మరింత వేడెక్కించింది. అసెంబ్లీ నుంచి ఎర్రవల్లి బయలుదేరిన కేటీఆర్, హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. కేటీఆర్‌ను బోయినపల్లి, హరీశ్‌రావును జవహర్‌నగర్ పోలీసుస్టేషన్‌కు తరలించారు. అక్కడకు బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలిరావడంతో బోయిన్‌పల్లి స్టేషన్ వద్ద ఇరువర్గాలకు మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. రాళ్లు రువ్వుకోవడంతో ఉద్రిక్తతలకు దారితీసింది. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసం వద్ద కాంగ్రెస్ నిరసనలపై బీఆర్ఎస్ తీవ్రస్థాయిలో మండిపడింది. ఫామ్‌హౌస్ వద్ద పరిణామాలతో కేటీఆర్, హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి ఎర్రవల్లికి బయల్దేరారు. బొల్లారం వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకున్నారు. హకీంపేట

..మిగతా 2లో

# రాష్ట్రంలో దృతరాష్ట్రుడి పాలనా?
## మాజీ హోం మంత్రి సబితా ఇంద్రా రెడ్డి

అసెంబ్లీ సాక్షిగా దుశ్యసన పర్వాం. సబితా రెడ్డి

మాజీ మహిళ మంత్రి పై అనుచితంగా ప్రవర్తించిన భద్రత సిబ్బంది పై మండి పాటు

తనపై కూడ దాడిచేసి జుట్టు లాగి గొంతు నూమిలారని బావోద్వేగతం

భారీ ఎత్తున ధర్నాలు... నిరసనలు.. రాస్తారోకోలతో అట్టుడుకిన తెలంగాణ

**తెలంగాణ, సెప్టెంబర్ 08 (ప్రభాత ఉదయం )**



తెలంగాణ రాష్ట్రంలో దృతరాష్ట్రుడి పాలన కొనసాగాతుందని... దృతరాష్ట్రుడి రాజ్యంలో దుర్యోధనుని మాదిరిగా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారిస్తున్నారని రానున్న కురుకేత్ర యుద్ధంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని యావత్ తెలంగాణ ప్రజలు తరిమి కొడతారని మాజీ హోం మంత్రి, బి ఆర్ ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లొర్ లీడర్, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రాతెద్ది తీవ్ర స్థాయిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై మండిపడ్డారు. నిన్న అసెంబ్లి దగ్గర తనపై తన తోటి మహిళ ఎమ్మెల్యే లతో పాటు బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలా పై జరిగిన పాశవిక దాడిని ఖండించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ.. దృతరాష్ట్రుడి పాలనను గుర్తు చేస్తూ చరిత్ర వివరించారు చరిత్ర చెబుతూ.... పూర్వం మహాభారతం లో కురువంశానికి చెందిన హస్తినాపురం రాజు దృతరాష్ట్రుడు

..మిగతా 2లో

## మహిళా ఎమ్మెల్యేలపై దాడి...
# పోలీసుల చర్యలేవి?

వారికి జరిగింది చూస్తే గుండె తరుక్కుపోతుంది

దాడిపై అసెంబ్లీలో ప్రశ్నించిన హరీష్ రావు

నీ తల్లికి కాదు మా అమ్మకు అవమానం జరిగింది

ఘాటుగా బదులిచ్చిన స్పీకర్ గడ్డం ప్రసాద్



**హైదరాబాద్, సెప్టెంబర్ 8 (ప్రభాత ఉదయం)**

బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై అసెంబ్లీ వద్ద జరిగిన అమానుష ఘటనపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని, అక్కాచెల్లెమ్మలకు జరిగింది చూస్తే గుండె తరుక్కుపోతుందని హరీష్ రావు అన్నారు. అయితే అవమానం జరిగింది నీ తల్లికి కాదు, మా అమ్మకు అని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మాజీ హోం మంత్రి సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలపై జరిగిన దాడిలో పోలీసులపై చర్యలను మంత్రి శ్రీధర్ బాబు పరిశీలిస్తామని అన్నారు. సబితక్క గొంతునొక్కారు, మగ పోలీసులు ఈ పని చేసినట్లు వీడియోలో స్పష్టంగా కనిపిస్తుంటే.. దీనిపై

..మిగతా 2లో



## కేబినెట్ విస్తరణ ఊహాగానాలపై
# మహేశ్ గౌడ్ స్పందన

మంత్రుల శాఖలను సమూలంగా మార్చాలని అధిష్ఠానానికి చెప్పా.. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్

పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా కేబినెట్ పునర్‌వ్యవస్థీకరణపై సూచనలు చేశానని వెల్లడి

తనకు మంత్రి పదవి ఇవ్వడం అధిష్ఠానం నిర్ణయమన్న మహేశ్ గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 8 (ప్రభాత ఉదయం)**

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో కేబినెట్ విస్తరణ, మంత్రుల శాఖల మార్పుపై ఊహాగానాలు షికారు చేస్తున్న వేళ, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. గాంధీ భవన్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ...

..మిగతా 2లో

# కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు వెళ్తుండగా కేటీఆర్ అరెస్ట్

**మొదటి పేజీ తరువాయి...**

వద్ద కేటీఆర్, హరీశ్‌రావును నిలిపివేశారు. దీంతో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు.

వందల మంది బలగాలు ఉన్నాయి : కేసీఆర్ ఇంటిపైకి కాంగ్రెస్ శ్రేణులను తీసుకుపోవాలని సూచనలు ఉన్నాయా అని పోలీసులను కేటీఆర్ ప్రశ్నించారు. కేసీఆర్ ఇంటి వైపు ఎవరూ వెళ్లకుండా చర్యలు తీసుకున్నామని పోలీసు ఉన్నతాధికారులు కేటీఆర్‌కు తెలిపారు. ఫామ్‌హౌస్ వద్ద వందల మంది బలగాలు ఉన్నాయని పోలీసులు చెప్పారు. అయితే ఎస్కార్ట్, రోప్ పార్టీలను ఇచ్చి తీసుకుపోతున్నారంటూ ఓ వీడియోను కేటీఆర్ పోలీసులకు చూపించారు. కాంగ్రెస్ వారిని కూడా అటువైపు వెళ్లకుండా పోలీసులు ఆపాలని సూచించారు. అయినప్పటికీ పోలీసులు అనుమతించకపోవడంతో కేటీఆర్, హరీశ్‌రావు బొల్లారం చౌరస్తా నుంచి ఎర్రవల్లికి పాదయాత్రగా బయల్దేరారు. దీంతో వారిని అరెస్ట్ చేసి, కేటీఆర్‌ను బోయిన్‌పల్లి, హరీశ్‌రావును జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లకు తరలించారు.

12 పైసలు ఇవ్వలేదు : దళితులపై ప్రేమ ఉంటే గిరిజన డిక్లరేషన్ హామీలు అమలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. దళితబంధు రూ.12 లక్షలు ఇస్తామని చెప్పి 12 పైసలు ఇవ్వలేదని విమర్శించారు. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ఎస్సీ, ఎస్టీలకు 30 శాతం వాటా ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు.

"కేసీఆర్, బీఆర్‌ఎస్ నేతలను దూషించేందుకు ఒక రోజంతా సభ పెట్టండి. మిగిలిన వారం రోజులైనా ప్రజా సమస్యలపై మాట్లాడుదాం. ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి వెయ్యి రోజులైంది. అన్ని వర్గాలు అసంతృప్తితో ఉన్నాయి. ప్రభుత్వ హామీలు, ఆరు గ్యారంటీలపై సభలో చర్చిద్దాం. దళిత స్పీకర్ అని సీఎం రేవంత్‌రెడ్డి ఎక్కడాలేని ప్రేమ కురిపిస్తున్నారు" – కేటీఆర్, మాజీ మంత్రి

ఈ క్రమంలోనే కేటీఆర్‌తోపాటు బీఆర్‌ఎస్ నేతలను అరెస్టు చేసి ఉంచిన బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ ఆవరణ తీవ్ర ఉద్రిక్తతకు వేదికైంది. గులాబీ శ్రేణులు భారీ సంఖ్యలో పీఎస్ వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. అదే సమయంలో కాంగ్రెస్ శ్రేణులు కూడా అక్కడకు రావడంతో పరిస్థితి ఒక్కసారిగా వేడెక్కింది. ఇరు పార్టీల కార్యకర్తలు తీవ్రస్థాయిలో నినాదాలు చేసుకుంటూ ఘర్షణకు దిగారు. ఆగ్రహంతో రగిలిపోయిన బీఆర్‌ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు పోలీస్ స్టేషన్ ముందే కుర్చీలు, రాళ్లతో పరస్పరం దాడి చేసుకున్నారు.

సబిత గొంతు పిసికితే రేవంత్ రెడ్డికి కనపడలేదా : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శించారు. సభలో సమస్యలు చర్చించకుండా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. సబితా ఇంద్రారెడ్డి గొంతు పిసికితే రేవంత్ రెడ్డికి కనపడలేదని, మహిళ ఎమ్మెల్యేలు ఫిర్యాదు ఇస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలు ఏమనుకుంటారోనన్న జ్ఞానం లేదా అని నిలదీశారు. ఘాటు వ్యాఖ్యలు చేసిన హరీశ్‌రావు : రేవంత్ రెడ్డి కలియుగ దుశ్శాసనుడు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కౌరవులకు పట్టిన గతి కాంగ్రెస్‌కు పడుతుందని హరీశ్ వ్యాఖ్యానించారు. బీజేపీ సభ్యులు ప్లకార్డులతో అసెంబ్లీలోకి వెళ్లారన్న హరీశ్, దీన్నిబట్టే బడే భాయ్ చోటే భాయ్ బంధం అర్థం అవుతోందన్నారు. సీఎం చేతకాని తనం వల్ల క్రాప్ హాలిడే ఇచ్చే పరిస్థితి నెలకొందని ఆరోపించారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడతామని స్పష్టంచేశారు.



## ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ సస్పెన్షన్

**మొదటి పేజీ తరువాయి...**

సస్పెన్షన్ నిర్ణయం వెలువడింది. అసెంబ్లీ ఆవరణలో జరిగిన ఘటనకు సంబంధించి తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిలపై పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం ఉదయం వారిని అదుపులోకి తీసుకుని విచారించిన తర్వాత కోర్టులో హాజరుపరిచారు. అయితే నాంపల్లి కోర్టు పోలీసుల రిమాండ్ అభ్యర్థనను తిరస్కరించింది. వ్యక్తిగత పూచీకత్తుతో విడుదల చేయాలని ఆదేశిస్తూ ఒక్కొక్కరు రూ.10 వేల పూచీకత్తుతో పాటు రెండు షఉ్యరిటీలు సమర్పించాలని సూచించింది. కోర్టు ఆదేశాల మేరకు షఉ్యరిటీలు సమర్పించిన తర్వాత ఇద్దరు ఎమ్మెల్సీలు విడుదలయ్యారు. కోర్టు నుంచి విడుదలైన తర్వాత ఇద్దరు ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిలు శాసనమండలికి హాజరయ్యారు. వారు సభలోకి రావడంపై అధికారపక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తాతా మధు, నవీన్ రెడ్డిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీలు డిమాండ్ చేశారు. ఈ పరిణామాల మధ్యే సస్పెన్షన్ తీర్మానం మండలి ముందుకు వచ్చింది. తమ పార్టీ ఎమ్మెల్సీలపై సస్పెన్షన్ వేటు వేయడాన్ని బీఆర్‌ఎస్ తీవ్రంగా వ్యతిరేకించింది. తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిలను నిబంధనలకు విరుద్ధంగా సస్పెండ్ చేశారని ఆరోపిస్తూ బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీలు మండలి ఆవరణలో ఆందోళన చేపట్టారు. సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ బైఠాయించారు. ప్రభుత్వం తమ పార్టీ నేతలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని బీఆర్‌ఎస్ నేతలు ఆరోపించారు.

## కేబినెట్ విస్తరణ ఊహాగానాలపై మహేశ్ గౌడ్ స్పందన

**మొదటి పేజీ తరువాయి...**

ప్రస్తుతం కేబినెట్‌లో ఉన్న మంత్రుల శాఖలన్నింటినీ సమూలంగా పునర్వ్యవస్థీకరించి, కొత్త శాఖలను కేటాయించాలని తాను కాంగ్రెస్ హైకమాండ్‌కు స్పష్టమైన సూచన చేసినట్లు వెల్లడించారు. పీసీసీ అధ్యక్షుడిగా తన పరిధి మేరకు పార్టీ ప్రయోజనాల కోసం ఈ సలహా ఇచ్చానని... దానిపై తుది నిర్ణయం తీసుకోవడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అధిష్ఠానం చేతిలోనే ఉందన్నారు. ఇక తనను మంత్రివర్గంలోకి తీసుకునే అంశంపై స్పందిస్తూ... ఆ విషయాలన్నీ అధిష్ఠానం నిర్ణయానికే వదిలేశానని తెలిపారు. ప్రస్తుతం పార్టీని బలోపేతం చేసే బాధ్యత కలిగిన పీసీసీ అధ్యక్షుడిగా నిరంతరం పనిచేస్తున్నానని పేర్కొన్నారు.

## రాష్ట్రంలో దృతరాష్ట్రుడి పాలనా?

**మొదటి పేజీ తరువాయి...**

అనే అంధః (కళ్లులేని ) మహారాజు ఉండేవాడని ఆంధః మహారాజుకు దుర్యోధనుడు, దుస్సాశానలుతో పాటు వందమని కౌరవులు వుండే వారాని, అయితే హస్తయినాపురం రాజ్యం లో దుర్యోధనుని ఆగదాలకు అడ్డు అదుపు లేకుండా పోయెదని ప్రజా వ్యతిరేక విధానాలు అన్న తమ్ముల ఆగడాలతో కురుకేత్ర యుద్ధం వచ్చి దుర్యోధనుడు దుష్యాశానుడూ కనుమరుగయ్యారని అదే విధంగా నేడు తెలంగాణ రాష్ట్రంలో పాశ[illegible]క రాజ్యం నడుస్తుందని దుర్యోధనుని, దుసశానుని రెండు పాత్రాలను రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తనలో ఇముడుచుకున్నారని అందుకు నిన్న మాపై జరిగిన దాడి ఘటనలే నిదర్శనం అని అన్నారు. రాష్ట్రలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైపల్యం చెందిందని కాంగ్రెస్ అధిష్టానం గుర్తించన దృతరాష్ట్రుని పాలన మాదిరిగా హస్తినాపురం ( ఢిల్లీ ) కాంగ్రెస్ పెద్దలు చూసి చూడనట్లు వదిలేస్తున్నారని అందుకు ప్రతి సారి



కప్పం కట్టి తన పదవిని కాపాడుకుంటున్నారని ఆరోపించారు.

**అసెంబ్లీ సాక్షి గా దుశ్యసన పర్వాం.**

అసంబ్లీ సాక్షి గా నా తోటి మాజీ మంత్రి ఎమ్మెల్యే సునీతా లక్ష్మా రెడ్డి ని అసెంబ్లీ భద్రతా సిబ్బంది చీర లాగి దుష్యసన పర్వాం చూపించారని అది సాక్షాత్తు రాష్ట్ర ముఖ్య మంత్రి హోం మంత్రి గా బాధ్యతలు నిర్వస్తున్న తరుణం లో మహిళలపై దాడులు జరగడం సిగ్గు చెటని సబితా రెడ్డి మండి పడ్డారు. అస్సల్ రాష్ట్రం లో ప్రజా పాలన నడుస్తుందా అని ప్రశ్నించారు. స్వార్థ ప్రయోజనాలకోసం మహిళ మంత్రిని భర్తరఫ్ చేయడం కాదు నాతో పాటు మహిళా ఎమ్మెల్యే జరిగిన దాడిని నిరసిస్తూ హోం మంత్రి గా బాధ్యతలు నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డి ని హోం మంత్రి బాధ్యతలు నుంచి తప్పించి భర్తరఫ్ చేయాలనీ డిమాండ్ చేశారు.

**నాపై దాడి చేసి... జుట్టు లాగి గొంతు నూమిలారు..**

తన సుదీర్ఘ ( దాదాపుగా 26 ఏళ్ల ) రాజకీయ జీవితం లో ఇలాంటి ఘటనలు చూడలేదని సబితా రెడ్డి అవేదన వ్యక్తం చేశారు. ప్రజా పాలన అంటే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లపై దాడులు చేయడమా అని ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్ర తొలి మహిళా హోం మంత్రి గా పనిచేసిన తనపైనే దాడి చేసి జుట్టు పట్టి లాగారని అంతటి తో ఆగకుండా గొంతు నులిమే ప్రయత్నం చేశారనీ బావోద్వేగానికి లోనై కంట తడి పెట్టారు.

## మోదీ వేదిక వద్ద తుపాకీ కలకలం

**మొదటి పేజీ తరువాయి...**

వేదిక వద్ద ప్రధాన మంత్రి కార్యాలయానికి చెందిన అధికారిగా చెప్పుకుంటూ తిరుగుతున్న వ్యక్తులు బీకేసీలోని నీతా ముఖేశ్ అంబానీ కల్చరల్ సెంటర్‌లోకి ప్రవేశించారు. అక్కడే విధులు నిర్వర్తిస్తున్న భద్రతా సిబ్బంది వారిద్దరి అనుమానాస్పద ప్రవర్తనను గమనించి అడ్డుకున్నారు. వారివద్ద ఉన్న ఐడీ కార్డులను తనిఖీ చేసి నకిలీవని గుర్తించారు. అనంతరం వారిద్దరిని ముంబయి పోలీసులకు అప్పగించారు. అనుమానితుడిని రోహన్ పరేఖ్‌గా పోలీసులు గుర్తించారు.

**'షాపింగ్ మాల్ ఘటనకు మోదీ ఈవెంట్‌కు సంబంధం లేదు'**

ఇదిలా ఉండగా, ముంబయిలో బీకేసీలో ఉన్న ఒక షాపింగ్ మాల్‌లోకి తుపాకీతో ప్రవేశించడానికి ప్రయత్నించిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు పోలీసులు మంగళవారం తెలిపారు. అయితే, ఆ ఘటన సోమవారమే బీకేసీలోని 'జియో వరల్డ్ ప్లాజా'లో జరిగిందని, దీనికి ప్రధాని కార్యక్రమంతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఓ అధికారి తెలిపిన వివరాల ప్రకారం, సోమవారం షాపింగ్ ప్లాజాలో ఉన్న ఓ షాపింగ్ మాల్‌లోకి గుర్తుతెలియని ముగ్గురు అనుమానితులు ప్రవేశించడానికి యత్నించారు. భద్రతా సిబ్బంది వారిని అడ్డుకోగా, వారు అనుమానాస్పదంగా ఉన్న ప్రభుత్వ గుర్తింపు కార్డును చూపించి, గార్డులతో వాదించి, బలవంతంగా లోపలికి వెళ్లారు. ఆ సమయంలో అక్కడే ఉన్న మాల్ సెక్యూరిటీని తుపాకీ చూపించి బీకేసీలోని జియో వరల్డ్ ప్లాజాలోకి బలవంతంగా ప్రవేశించారు. అనంతరం విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని నిందితులను అరెస్టు చేశారు. అయితే, నిందితుల వద్ద లభించిన ఆయుధానికి లైసెన్స్ ఉన్నట్లు తేలిందని, ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలుసుకోవడానికి దర్యాప్తును ముమ్మరం చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

## జరిమానాల బాదుడు: సామాన్యుడిపై మోత.. ప్రభుత్వ వాహనాలకి మినహాయింపులా?

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8 (ప్రభాత ఉదయం)**

రోడ్డు నిబంధనల పేరుతో రవాణా శాఖ అధికారులు సామాన్యుల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ, భారీ జరిమానాలతో చెలగాటమాడుతున్నారని డ్రైవర్ల అసోసియేషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. వాహనానికి ఎల్ఈడీ లైట్ అమర్చుకున్నారనే నెపంతో ఏకంగా [illegible]5,000 జరిమానా విధించడంపై డ్రైవర్లు, వాహనదారులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణ రవాణా శాఖ అధికారిక ప్రాసిక్యూషన్ జాబితా ప్రకారం నిబంధనలకు విరుద్ధంగా వాహనాల్లో మార్పులు చేయడం లేదా రోడ్డు భద్రతా ప్రమాణాల ఉల్లంఘనలపై వేర్వేరు సెక్షన్లు, నిబంధనలు ఉన్నప్పటికీ... ప్రతీ సందర్భంలోనూ ఎల్ఈడీ లైట్లకు ఒకే రీతిగా [illegible]5,000 వసూలు చేయడం వెనుక గల చట్టబద్ధతపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ప్రభుత్వ వాహనాలకు ఒక న్యాయం.. సామాన్యుడికి మరొకటా?అధికారులు, డిపార్ట్‌మెంట్ వాహనాల్లో ఎల్ఈడీ లైట్లను నిరభ్యంతరంగా ఉపయోగిస్తున్నప్పుడు, అదే లైట్లు వేసుకున్న ప్రైవేటు వాహనాలపై మాత్రం తక్షణమే చలానాలు విధిస్తుండటంపై డ్రైవర్ల సంఘాలు నిలదీస్తున్నాయి. అత్యవసర సేవలు, ప్రభుత్వ వాహనాలకు ప్రత్యేక నిబంధనలు ఉన్నప్పటికీ, కేవలం సామాన్యులనే లక్ష్యంగా చేసుకుని భారీ చలానాలు విధించడం ఏమాత్రం సమంజసం కాదని వారు మండిపడుతున్నారు.

**చెల్లుబాటు అయ్యే సెక్షన్లపై స్పష్టత ఏది?**

వాహనం (కారు, బొలెరో, ట్రావెలర్) ఏ రకమైనది? ఎల్ఈడీ లైటును ఎక్కడ అమర్చారు (ముందు భాగం, పైకప్పు లేదా లోపల) ? అది ఫ్లాషింగ్ బీకన్ లైటా లేక అదనపు వెలుగు కోసం వేసుకున్న సాధారణ లైటా? అనే విషయాలను సరిగ్గా పరిశీలించకుండానే రూ. 5,000 జరిమానాలు వేస్తున్నారని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ ఉల్లంఘనలకు వర్తించే చట్టబద్ధమైన సెక్షన్లు, ఆఫెన్స్ కోడ్‌లను పారదర్శకంగా వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు.

**అధికారులు స్పందించాలి: డ్రైవర్ల అసోసియేషన్ డిమాండ్**

జోగులాంబ గద్వాల జిల్లా రవాణా కార్యాలయంలో అధికారికంగా నమోదైన మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (వీఎ×) =. రాధిక మరియు ఉన్నతాధికారులు ఈ జరిమానాల విధింపుపై తక్షణమే స్పష్టత ఇవ్వాలని డ్రైవర్ల అసోసియేషన్ కోరుతోంది. రూల్స్ పేరుతో పేద, మధ్యతరగతి డ్రైవర్ల జీవితాలతో, ఉపాధితో చెలగాటం ఆడవద్దని, నిబంధనల ప్రకారం చలాన్ల కాపీల్లో సరైన సెక్షన్లు పొందుపరచడంతో పాటు అప్పీల్ చేసుకునేందుకు అవకాశాలు కల్పించాలని గద్వాల జిల్లా డ్రైవర్ల సంఘం డిమాండ్ చేస్తోంది.

## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8(ప్రభాత ఉదయం)**

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలు, ఎన్నికల సామగ్రి నిరంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మంగళవారంరాజేంద్రనగర్‌లోని ఈవీఎం గోడౌన్‌ను సందర్శించి త్రైమాసిక తనిఖీ నిర్వహించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్‌లో భద్రపరిచిన బ్యాలెట్ యూనిట్లు, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, ఇతర ఎన్నికల సామగ్రి మరియు వాటిని భద్రపరిచిన గదులను కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎంలు, ఎన్నికల సామగ్రిని భద్రంగా భద్రపరుస్తున్న విధానాన్ని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు తదితర ఎన్నికల సామగ్రికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గోడౌన్‌లో భద్రపరిచిన యంత్రాల సంఖ్య, వాటి భద్రత, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. ఈవీఎంలు మరియు ఎన్నికల సామగ్రి విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గోడౌన్ భద్రత, సీసీటీవీ పర్యవేక్షణ, సీల్ విధానం, రిజిస్టర్ల నిర్వహణ వంటి అంశాలను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.త్రైమాసిక తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్ సీల్‌ను తెరిచి, భద్రపరిచిన ఈవీఎంలు మరియు ఇతర ఎన్నికల సామగ్రిని పరిశీలించారు. తనిఖీ ప్రక్రియ పూర్తయిన అనంతరం ఎన్నికల నిబంధనల ప్రకారం గోడౌన్‌కు తిరిగి సీల్ వేయించారు. మొత్తం ప్రక్రియ పారదర్శకంగా, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించబడింది. ఎస్ ఐ ఆర్ హియరింగ్ ప్రక్రియ పరిశీలన




అనంతరం రాజేంద్రనగర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్) హియరింగ్(ఎస్ ఐ ఆర్) హియరింగ్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు.హియరింగ్‌కు హాజరవుతున్న ప్రజలతో మాట్లాడి, వారి దరఖాస్తులు మరియు సమర్పిస్తున్న పత్రాల వివరాలను తెలుసుకున్నారు. హియరింగ్ సమయంలో ప్రజలు అవసరమైన పత్రాలను సక్రమంగా సమర్పించేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.

హియరింగ్ ప్రక్రియను ఎన్నికల నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. హియరింగ్‌కు వచ్చే ప్రతి దరఖాస్తుదారునికి ప్రక్రియపై స్పష్టమైన సమాచారం అందించి, వారి సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆర్డీఓ శ్రీధర్, తహశీల్దార్, వేర్‌హౌస్ ఇన్‌చార్జ్ రాములు, ఎన్నికల విభాగం అధికారి రవీంద్ర గుప్తా, సంబంధిత అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు ఎన్. ధనుంజయ, బి జె పి నుంచి వై. శ్రీధర్, బి ఆర్ ఎస్ నుంచి వీర్లపల్లి నవీన్ కుమార్, సిపిఐఎం నాయకులు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఎమ్మెల్యేలపై దాడి... పోలీసుల చర్యలేవి?

**మొదటి పేజీ తరువాయి...**

దీనిపై ఇప్పటికీ చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సునీతా లక్ష్మారెడ్డిని చీర లాగి అవమానిస్తే.. ఆ పోలీసులపై చర్యలు తీసుకోవడానికి బదులుగా వీరిపైనే కేసులు నమోదు చేసి వేధించడం ఏంటని ప్రశ్నించారు. బాధితులకు న్యాయం చేయాల్సిందిపోయి, వారిపై కేసులు నమోదు చేసి వేధించడంపై హరీష్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది మంచి పద్ధతి కాదని, ఇది గౌరవసభ కాదని, కౌరవ సభగా మారిందంటూ మండిపడ్డారు. ఆనాడు కౌరవులకు పట్టిన గతే మీకు పడుతుందని, ఈ విషయాలు గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గురించి మాట్లాడుతూ.. మీరంటే నాకు చాలా గౌరవం, చాలా ఇష్టం. చాలా ఏళ్ల నుంచి సభలో మీతో కలిసి పనిచేశాం. ఎమ్మెల్సీ తాతా మధు తాను స్పీకర్‌ను ఉద్దేశించి ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని చెప్పారు. ఒకవేళ మీరు మిమ్మల్ని అన్నారని భావిస్తే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నానంటూ విచారం వ్యక్తం చేశారు. మీ ప్రభుత్వానికి నిజంగానే ఎస్సీ, ఎస్టీలపై చిత్తశుద్ధి ఉంటే డిక్లరేషన్ ఎందుకు ప్రకటించడం లేదని ప్రశ్నించారు. 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేయకుండా తాళం ఎందుకు వేశారో ప్రజలకు చెప్పాలని నిలదీశారు. మహిళా ప్రజాప్రతినిధులను ప్రభుత్వం గౌరవిస్తుంది. సభాధ్యక్షుడిగా నాకు కూడా గౌరవం ఉందని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. అయితే మహిళా ఎమ్మెల్యేలపై కేసులు పెట్టారని హరీష్ రావు ప్రస్తావించగా.. మీరు చెప్పింది మేం విన్నాం. మేం చెప్పింది కూడా వినండి. హరీష్ రావు మీకు కాదు, నాకు ఉండాలి ఆవేశం. వాళ్లు అన్నది నీ తల్లిని కాదు, నా తల్లిని అవమానించారు. సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కోవా లక్ష్మీలు నాకు సోదరిమణుల్లాంటి వారు. వారిపట్ల నాకు గౌరవం ఉంది. నా తల్లిని మాటలు అన్నారు, అనుచిత వ్యాఖ్యలు చేశారు దీనికి ఏం సమాధానం చెబుతావు హరీష్ రావు అని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సభలో గట్టిగానే ప్రశ్నించారు. అసెంబ్లీ వద్ద సోమవారం నాడు సభ్యుల తీరుపై మంత్రి సీతక్క అసెంబ్లీలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా పోలీసుల ముందు బట్టలు విప్పాల్సిన అవసరమేంటని, స్పీకర్‌ను, ఆయన తల్లిని దూషించడం కరెక్టేనా అని నిలదీశారు. పోలీసులపై దాడి చేసిన, స్పీకర్‌ను దూషించిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సభలో రూల్స్ తెచ్చిన నేతలే వాటిని ఉల్లంఘిస్తూ అసభ్యకర భాషతో మాట్లాడటం సిగ్గుచేటన్నారు. అయితే, తమ చీరలు లాగి కొట్టారని బీఆర్‌ఎస్ మహిళా ఎమ్మెల్యేలు చేస్తున్న ఆరోపణలపై స్పందిస్తూ.. నిజంగా దాడి జరిగితే విచారించి బాధ్యులైన పోలీసులపై కేసులు పెట్టి చర్యలు తీసుకుంటామని సీతక్క స్పష్టం చేశారు.

## జాంపల్లి వద్ద అదుపు తప్పిన ప్రైవేటు స్కూల్ బస్సు

**తప్పిన పెను ప్రమాదం**

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8 (ప్రభాత ఉదయం)**

ధరూర్ మండలం జాంపల్లి గ్రామ శివారులో గద్వాల కు చెందిన ఒక ప్రైవేటు స్కూల్ బస్సు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. ఆ సమయంలో బస్సులో 60 మందికి పైగా స్కూల్ విద్యార్థులు ఉన్నారు. మంగళవారం ఉదయం కేటిదొడ్డి మండలం నుంచి గద్వాల మండల సంగాలలో గల ఒక ప్రైవేటు స్కూల్ కు విద్యార్థులు తరలిస్తున్న క్రమంలో జాంపల్లి గ్రామ శివారులో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. బస్సు స్టీరింగ్ విరగడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందని తెలిసింది. అయితే ఫిట్నెస్ లేని బస్సును నడుపుతున్నారని, గతంలో విద్యార్థుల




తల్లిదండ్రులు స్కూల్ యజామాన్యానికి ఫిర్యాదు చేసిన నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. చాల పాత బస్సు కావడంతో పాటు బస్సులో పరిమితికి మించి విద్యార్థులను కూర్చోబెడుతున్నారని తల్లిదండ్రులు పేర్కొన్నారు. స్కూల్ బస్సు జాంపల్లి వద్ద ఉన్న ర్యాలంపాడు కాలువ క్రాస్ చేయంగానే ఈ ప్రమాదం చోటు చేసుకోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. కాలువ రాక ముందే ఈ ఘటన చోటు చేసుకుంటే పరిస్థితి మరోలా ఉండేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేధనకు గురయ్యారు. రవాణ శాఖ అధికారులు లంచాలకు మరిగి ప్రైవేటు స్కూల్ బస్సులకు ఫిట్నెస్ లేకుండా అనుమతులు ఇవ్వడంతోనే ప్రైవేటు స్కూల్ యాజామాన్యం ఇష్టానురాజ్యం అయిందని తల్లిదండ్రులు మండిపడుతున్నారు. ఇలాంటి ఘటనలు పునారవృతం కాకుండా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

# ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం: సి ఈ గోపయ్య



ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను సన్మానిస్తున్న టీజీఎస్పీడీసీఎల్ ఆర్ఆర్ జోన్ సీఈ గోపయ్య, రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ ఎస్ ఈ రవి ప్రసాద్



గణేష్ ప్రతిమ ల తయారు కేంద్రాన్ని పరిశీలిస్తున్న సి ఇ గోపయ్య



మైలార్ దేవుపల్లి విద్యుత్ సెక్షన్ సుభాన్ కాలనీలో ట్రాన్స్ ఫార్మర్ ను పరిశీలిస్తున్న సిఇ గోపయ్య, ఎస్ ఈ రవి ప్రసాద్

### గణేష్ ఉత్సవాల్లో విద్యుత్తు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసిన టీజీఎస్పీడీసీఎల్ ఆర్ జోన్ నూతన సి ఈ గోపయ్య

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 8(ప్రభాత ఉదయం)**

టీజీఎస్పీడీసీఎల్ ఆర్ జోన్ నూతన చీఫ్ ఇంజనీర్ ఎల్ గోపయ్య, రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ ఎస్ ఇ గా ఎస్ రవి ప్రసాద్ లు పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. టీజీఎస్పీడీసీఎల్ చేపట్టిన ప్రజా బాటలో భాగంగా మైలార్ దేవుపల్లిలోని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్వగృహంలో సీఈ గోపయ్య, ఎస్ ఈ రవి ప్రసాద్, రాజేంద్రనగర్ డి ఈ పి రత్నాకర్ రావు, గగన్ పహాడ్ విద్యుత్ సబ్ డివిజన్ ఏ డి ఈ ఈశ్వర్ ప్రసాద్, సెక్షన్ ఏఈ శ్రీనివాసులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... ప్రజలు విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. లెనిన్ కారణంగా రాబోయే మాసాల్లో మరింత వాతావరణంలో వేడి ఎక్కువగా ఉ ఒటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారని అందుకోసం విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా మౌలిక సదుపాయాలను పెంపొందించాలని ఆయన అధికారులకు సూచించారు. అందుకు సీఈ గోపయ్య, ఎస్ ఈ రవిప్రసాద్ లు సానుకూలంగా స్పందించి క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు.

**గణేష్ ప్రతిమల తయారు కేంద్రాన్ని పరిశీలించిన సీఈ గోపయ్య...**

మైలార్ దేవుపల్లి లోని గణేష్ ప్రతిమల తయారీ కేంద్రాన్ని టీజీఎస్పీడీసీఎల్ ఆర్ జోన్ సీఈ ఎల్ గోపయ్య, రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ ఎస్ ఇ ఎస్ రవి ప్రసాద్, డి ఈ రత్నాకర్ రావు లు సందర్శించి తయారీ కోసం వినియోగిస్తున్న విద్యుత్ సమర్థ్యాన్ని పరిశీలించారు. గణేష్ ఉత్సవాలలో విద్యుత్ ప్రమాదాల నివారణకు అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**మైలర్ దేవ్ పల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిశీలించిన సీఈ గోపయ్య...**

టీజీఎస్పీడీసీఎల్ విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా చేపట్టిన ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా ఆర్ఆర్ జోన్ సీఈ గోపయ్య, ఎస్ ఈ రవి ప్రసాద్ లు మైలార్దేవ్ పల్లి విద్యుత్ సబ్ స్టేషన్ సందర్శించి సామర్థ్యాన్ని సెక్షన్ అధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యుత్తు విని యోగానికి అనుగుణంగా మౌలిక సదుపాయాలు పెంపొందించడానికి ఎప్పటికప్పుడు చిత్ర స్థాయిలో అంచనాలు రూపొందించి సామర్థ్యాన్ని పెంపొందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.



## మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డిని పరామర్శించిన రాజేంద్రనగర్ బి ఆర్ ఎస్ నాయకులు

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 8 (ప్రభాత ఉదయం)**

రెండు రోజుల క్రితం మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిపై జరిగిన అనుహ్య సంఘటన నేపథ్యంలో మంగళవారం ఉదయం కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ నాయకత్వంలో పలువురు నాయకులు ఆమెను నివాసంలో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్‌తో పాటు నాయకులు సుభాష్ రెడ్డి, రమేష్ ముదిరాజ్, రాము యాదవ్ తదితరులు సబితమ్మను కలిసి అసెంబ్లీ ముందు చోటుచేసుకున్న సంఘటనకు సంబంధించిన వాతావరణం, వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమెకు ధైర్యం చెప్పి పరామర్శించారు.

## ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలను ఖండిస్తూ ఆల్విన్ కాలనీలో నిరసన ర్యాలీ

### దళితులు అంటే బిఆర్ఎస్ పార్టీకి చిన్నచూపు తీరు మారకపోతే వారికి తగిన బుద్ధి చెప్తాం..కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి.గోపాల్....

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 8 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను ఉద్దేశించి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆల్విన్ కాలనీ డివిజన్, శంషిగూడ డివిజన్లకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి.గోపాల్ ఆధ్వర్యంలో దళిత సంఘాల నాయకులతో కలిసి ఎల్లమ్మబండ గుడ్ విల్ హోటల్ చౌరస్తాలో ఎమ్మెల్సీ తాత మధు దిష్టిబొమ్మను తో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా డి గోపాల్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ప్రజాస్వామ్యమన్న దళితులన్న గౌరవం లేదని వారి ఇష్టానుసారంగా ఎవరిని పడితే వారిని దూషించడం అలవాటైపోయిందని కనీసం శాసనసభ స్పీకర్ అనే మర్యాద కూడా లేకపోవడం దురదృష్టకరమన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకుల తీరు మారకపోతే వారికి తగిన బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పోశెట్టి గౌడ్. సుధాకర్. అగ్రవాసు. యాదగిరి. మహేష్. కలీం. కే మల్లేష్. రాజు గౌడ్. శ్రీను. మల్లేష్. రాజు. గిరి. అంజలి. మరియు దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.



## రాబరీ కేసు ఛేదించిన జగద్గిరిగుట్ట పోలీసులు

### ముగ్గురు నిందితుల అరెస్ట్

### బంగారు చెవిదిద్దులు, ప్లాటినం ఉంగరం స్వాధీనం

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 8 (ప్రభాత ఉదయం)**



ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఏల్లమ్మబండ సిక్కు బస్తీలో ఇద్దరు వ్యక్తులను బెదిరించి, మహిళ వద్ద నుంచి బంగారు చెవిదిద్దులు, ప్లాటినం ఉంగరం దోచుకున్న రాబరీ కేసును జగద్గిరిగుట్ట పోలీసులు ఛేదించారు. ఈ ఘటన సెప్టెంబర్ 6న రాత్రి చోటుచేసుకోగా, బాధితులు కూకట్‌పల్లి నుంచి జీడిమెట్లకు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ముగ్గురు వ్యక్తులు అడ్డగించి బెదిరించారు. అనంతరం వారిని రహదారి సమీపంలోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి దాడి చేసి, మహిళ ఆభరణాలను బలవంతంగా లాక్కొని పరారయ్యారు. పోలీసులు అందించిన విశ్వసనీయ సమాచారంతో నిందితులు తిలిపిత్య దీపక్ సింగ్ (45) , బౌరి రాచన్ సింగ్ (25) , బురాని సుర్జిత్ సింగ్ (25) లను అరెస్ట్ చేశారు. విచారణలో నిందితులు నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. వారి వద్ద నుంచి సుమారు 4 గ్రాముల బరువున్న ఒక జత బంగారు చెవిదిద్దులు, ప్లాటినం ఉంగరాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. చీకటి పడిన తర్వాత ఒంటరిగా వెళ్లే వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని, నిర్మానుష్య ప్రాంతాలకు తీసుకెళ్లి బెదిరించి ఆభరణాలు దోచుకోవడం వీరి నేర పద్ధతిగా పోలీసులు తెలిపారు. నిందితుల్లో ఏ1పై గతంలో జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో రాత్రివేళ ఇంటి దొంగతనం కేసు ఉన్నట్లు వెల్లడించారు. ఇన్‌స్పెక్టర్ ఎన్.సురేష్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ పి.నరేంద్రరెడ్డి, ఎస్‌ఐ కె.శ్రీనివాస్, క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.




## సబితా ఇంద్రారెడ్డి పై జరిగిన సంఘటనకు నిరసనగా అట్టుడికిన మహేశ్వరం నియోజకవర్గం.

### మహిళా ప్రజాప్రతినిధిపై అనుచిత ఘటనను తీవ్రంగా ఖండించిన నాయకులు, కార్యకర్తలు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

**మహేశ్వరం, ( ప్రభాత ఉదయం)**

మాజీ మంత్రివర్యులు, బిఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి పై జరిగిన సంఘటనకు నియంత పాలనకు అద్దం పడుతుందని మహేశ్వరం నియోజకవర్గం బి ఆర్ఎ పార్టీ కార్యదర్శి మూర్కుంట్ల అరవింద్ శర్మ, ఉపాధ్యక్షులు లక్ష్మీ నరసింహారెడ్డిలు విమర్శించారు. మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పై అసెంబ్లీ వద్ద జరిగిన ఘటన నిరసనగా మంగళవారం బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మహేశ్వరం మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తీవ్రస్థాయిలో నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబితా ఇంద్రారెడ్డి పై జరిగిన ఘటనను వారు తీవ్రంగా ఖండించారు. ప్రజలకు సేవలందిస్తున్న మహిళా ప్రజాప్రతినిధి పట్ల ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని మండిపడ్డారు.

**ఇది కేవలం ఒక నాయకురాలికి జరిగిన అవమానం కాదు.**

సబితా ఇంద్రారెడ్డిపై అసెంబ్లీ సాక్షిగా జరిగిన ఘటనను ప్రతి మహిళా గౌరవానికి సంబంధించిన అంశంగా చూస్తున్నామని. ప్రజాస్వామ్యంలో రాజకీయ భేదాలు సహజం. కానీ వ్యక్తిగత గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉండకూడదని పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గ ప్రజల తరఫున ఈ ఘటనపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. మహేశ్వరం మండల కేంద్రంలో జరిగిన నిరసనతో సబితా ఇంద్రారెడ్డి కి మద్దతుగా పార్టీ శ్రేణులు ఒక్కతాటిపైకి వచ్చి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. మహిళ ఎమ్మెల్యేల గౌరవం, ప్రజాస్వామ్య విలువలు, ప్రజాప్రతినిధుల పట్ల మర్యాద ఉండాలాన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ నాయకులు , వివిధ మండలాలు డివిజన్ల అధ్యక్షులు ఆంగోత్ రాజు నాయక్, అర్కల కామేష్ రెడ్డి, రామిడి రామిరెడ్డి, జల్లెల్ల లక్ష్మయ్య , పెండ్యాల నగేష్ (హౌస్ అరెస్ట్) , పి.ఏ.సి.ఎస్ ఛైర్మన్లు మంచే పాండు యాదవ్, చెంద్రశేఖ, సీనియర్ నాయకులు కర్రోళ్ల చెంద్రయ్య , అంబయ్య యాదవ్, పి.సుధాకర్ రెడ్డి, డి.వెంకటేశ్వర రెడ్డి, మునగపాటి నవీన్, సయ్యద్ అదిల్ అలీ, కాడమోని ప్రభాకర్, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఉప సర్పంచులు వార్డు సభ్యులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ఛైర్మన్లు, మహిళా నాయకురాల్లు సుశీల రెడ్డి, లలితా జగన్, గీత రవికుమార్, మునగపాటి స్వప్న నవీన్, పంతంగి మాధవి, వంగేటి లక్ష్మి, దీపికా శేఖర్ రెడ్డి, స్వప్న జంగారెడ్డి, ముత్యాల లలితా కృష్ణ, సునీత పటేల్, ధనలక్ష్మి రాజు, రేఖ లక్ష్మణ్, పద్మా అంజయ్య, అనిత అనిల్ కుమార్ యాదవ్, రేఖా రమేష్, సునీత బాలరాజ్, జెన్నపల్లి పద్మ, సభావత్ మంజుల, జటోత్ సుజాత, కట్రావత్ భామిని, డి కృష్ణవేణి, కాడమోని స్వాతి ప్రభాకర్, అవులకాడి, సున్నం స్వప్న కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అన్నపై తమ్ముడు దాడి: గద్వాల జిల్లా ఆసుపత్రికి బాధితుడు తరలింపు

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8 ( ప్రభాత ఉదయం)**



పదే పదే తనపొలంలో ఉన్న పైప్ లైన్ కోస్తున్నాడని తమ్ముడిని నిలదీసిన నెప్పంతో అన్న పై తమ్ముడు, అతని కుమారుడు దాడికి పాల్పడిన ఘటన మంగళవారం ఉదయం ధరూర్ మండలం కొత్తపాలెం గ్రామంలో జరిగింది. వివరాలోకి వెళ్లితే.... కొత్తపాలెం గ్రామానికి చెందిన రంగప్ప, ఆంజనేయులు ఇద్దరు అన్నదమ్ములు కాగ సోమవారం రంగప్ప పొలానికి నీళ్లు పారబెట్టే పైప్ లైన్ ను అతని తమ్ముడు అంజనేయులు కోసాడని నిలదీయడంతో ఇరువరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. మంగళవారం ఉదయం పొలం వద్దకు వెళ్లిన రంగప్ప పై అంజనేయులు అతని కుమారుడు దాడికి పాల్పడటంతో రంగప్ప తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం అతడిని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుడు రంగప్ప ధరూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రంగప్ప వ్యవసాయానికి సాగు నీరు పారే పైప్ లైన్ ను పదే పదే కోయడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుందని, గతంలో కూడా ఇద్దరి మధ్య పాత కక్షలు ఉన్నట్లు గ్రామస్తులు వెల్లడించారు.




చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని శివరాంపల్లి లోని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం ఆవరణలో నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

## ఈ నెల 10వ తేదీన ఉద్యోగుల ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమం

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 8**

ఈ నెల 10వ తేదీన ఉద్యోగుల సమస్యలపై చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని రాజేంద్రనగర్ తాలూకా ఉద్యోగుల సంఘం చైర్మన్ మజ్జిగ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం శివరాంపల్లి లోని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం ఆవరణలో ఉద్యోగులతో కలసి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




జీ హెచ్ ఎం సీ రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయం ఆవరణలో సిబ్బందికి పర్యావరణ గణపతులను పంపిణీ చేస్తున్న జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి. చిత్రంలో అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి లు

## పర్యావరణ గణపతులనే ప్రతిష్టిద్దాం

### జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

**బుద్వేల్ , సెప్టెంబర్ 8 (ప్రభాత ఉదయం) :**

సెప్టెంబర్ 14న ప్రారంభం కానున్న వినాయక చవితి వేడుకలలో ప్రతి ఒక్కరు పర్యావరణ ( మట్టి) గణపతులనే ప్రతిష్టించి పూజలు చేయాలని జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి కోరారు. జోనల్ కార్యాలయం ఆవరణలో ఉన్న అత్తాపూర్ సర్కిల్ కార్యాలయం లో డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి తో కలిసి మంగళవారం సిబ్బందికి ఆయన జీహెచ్ఎంసీ తరఫున పర్యావరణ గణపతులను (మట్టి ) పంపిణీ చేశారు . ఈ సందర్భంగా సోలిపేట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, వాతావరణ, జల కాలుష్యాల నుంచి పర్యావరణాన్ని కాపాడాలంటే పర్యావరణ గణపతులు ( మట్టి) గణపతులనే ప్రతిష్టించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మట్టి గణపతులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో జీహెచ్ఎంసీ గ్రేటర్ వ్యాప్తంగా అన్ని డివిజన్ల లో పర్యావరణ గణపతులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. నిమజ్జన ఏర్పాట్లను కూడా పకడ్బందీగా చేయనున్నట్లు తెలిపారు. డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి మాట్లాడుతూ, అత్తాపూర్ సర్కిల్ లో 2,500 మట్టి గణపతులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వార్డు కార్యాలయం, సర్కిల్ కార్యాలయాల వద్ద పర్యావరణ గణపతులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు పర్యావరణ గణపతులను పూజించాలన్నారు. ఈ కార్యక్రమంలో సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్ కు చెందిన తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



గౌతం కుమార్ ను సన్మానిస్తున్న శంషాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు రాచమల్ల సురేష్

## తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన గౌతమ్ కుమార్ కు సన్మానం

**బుద్వేల్, సెప్టెంబర్ 8 (ప్రభాత ఉదయం) :**

తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గా నియమితులైన మొయినాబాద్ మండల తహసిల్దార్ కె గౌతమ్ కుమార్ ను మంగళవారం శంషాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు రాచమల్ల సురేష్ సన్మానించారు. తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా ఘన విజయం సాధించిన గౌతం కుమార్ ప్రజలకు మేలు చేసే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ కు చెందిన రాచమల్ల రాజ్ కుమార్, రాచమల్ల విశ్వనాథం , పొడిశెట్టి ఫణేంద్ర కుమార్ ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని, పుష్పగుచ్ఛం మరియు శాలువాతో ఘనంగా సత్కరించారు.



## బి కే ఎం ఆర్ టీం సిఎస్ జి' వినాయకుని లోగోను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8(ప్రభాత ఉదయం)**

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా గద్వాల మున్సిపాలిటి పరిధిలోని 28వ వార్డు కౌన్సిలర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న బి కే ఎం ఆర్ టీం సి ఎస్ జి వినాయకుడి లోగోను మంగళవారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పట్టణ ప్రజలందరూ వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, అత్యంత ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చంద్రశేఖర్, ముఖ్య నాయకులు తుమ్మల నర్సింహులు,వెంకటేశ్వర్‌రెడ్డి, నరహరి గౌడ్, జర్నలిస్టు లోకేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ జమ్ములమ్మ అమ్మవారి కల్యాణోత్సవం





**శ్రీ శ్రీ శ్రీ జమ్ములమ్మ అమ్మ వారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు**

**గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 8 (ప్రభాత ఉదయం)**

నడిగడ్డ ఇలవేల్పు శ్రీ జమదగ్ని సమేత శ్రీ జమ్ములమ్మ అమ్మ వారి కళ్యాణోత్సవ వేడుక మంగళవారం కన్నుల పండుగగా కొనసాగింది. కల్యాణోత్సవ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి దంపతులు అమ్మవారికి సాంప్రదాయం ప్రకారం పట్టు వస్త్రాలను, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. దేవాలయంలో గద్వాల ఎమ్మెల్యే దంపతులు, తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి దంపతులు, గద్వాల మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మీ నరసింహులు యాదవ్ దంఒతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా శ్రావణమాసం చివరి మంగళవారం పురస్కరించుకొని పచ్చటి పందిరిలో లోక జనని జమదగ్ని సమేత శ్రీ జమ్ములమ్మ అమ్మ వారి కళ్యాణోత్సవము కళ్యాణం కమనీయం మంగళ వాయిద్యాలతో నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ బోయ వెంకట్రాములు, ఆలయ ఈఓ పురేందర్ కుమార్





ఆధ్వర్యంలో బ్రాహ్మణులు వేదమంత్రోచ్చరణల మధ్య సరిగా మధ్యాహ్నం 12:15 నిమిషాలకు జమదగ్ని మహర్షిచేత జములమ్మ దేవతకు మాంగళ్యధారణ కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు.

**శ్రీజమ్ములమ్మా ఆలయ అభివృద్ధికి కృషి**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ నడిగడ్డ ప్రజల ఇలవేల్పుగా కొలిచే జమ్ములమ్మ అమ్మవారి 6వ వార్షిక కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు తదితర ప్రాంతాల నుంచి ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు వస్తున్నారని తెలిపారు. భక్తులకు అవసరమైన సౌకర్యాలను మరింత మెరుగుపరుస్తూ భవిష్యత్తులో జమ్ములమ్మ ఆలయాన్ని ప్రముఖ పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.

**కళ్యాణోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు**

జమ్మిచేడులోని శ్రీజములమ్మ అమ్మవారి కళ్యాణోత్సవ సందర్భంగా శ్రీజమ్ములమ్మ అమ్మ వారిని తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య దర్శించుకుని, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గద్వాల మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మీ నరసింహులు యాదవ్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

**పెద్ద ఎత్తున హాజరై పులకించిన భక్తులు..**

జమ్మిచేడులోని శ్రీజములమ్మ అమ్మవారి కళ్యాణోత్సవ వేడుకను తిలికించేందుకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు. మామిడి తోరణాలు, అరిటాకులతో వేసిన ముత్యాల పందిరిలో స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం దగ్గరగా చూడటానికి పెద్ద పెద్ద ఎస్‌ఈడీ తెరలలో కళ్యాణోత్సవంను చూసి భక్తులు తరించిపోయారు. కళ్యాణోత్సవం తర్వాత ఒక్కక్కరుగా అక్షింతలు చేసి స్వామి అమ్మవార్ల ఆశీస్సులను తీసుకున్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఫతేనగర్‌లో ఘనంగా
# వినాయకుని స్వాగతం

**27 ఏళ్ల సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న శ్రీ సిద్ధి వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఫ్యాబ్ టీం**

**కూకట్ పల్లి; సెప్టెంబర్ 8(ప్రభాత ఉదయం)**



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఫతేనగర్ నేతాజీ నగర్‌లో శ్రీ సిద్ధి వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఫ్యాబ్ టీం ఆధ్వర్యంలో వినాయకుని స్వాగత కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గత 27 సంవత్సరాలుగా భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాలను నిర్వహిస్తున్న ఫ్యాబ్ టీం ఈ ఏడాది కూడా ఘనంగా వేడుకలకు శ్రీకారం చుట్టింది. ఫతేనగర్ నేతాజీ నగర్ పైప్ లైన్ రోడ్ ప్రాంతంలో గత మూడు సంవత్సరాలుగా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న ఫ్యాబ్ టీం వినాయకుని ఆగమనం, స్వాగత కార్యక్రమం ఈసారి కూడా అత్యంత వైభవంగా సాగింది. భారీ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో నేతాజీ నగర్, ఫతేనగర్ పైప్ లైన్ రోడ్ ప్రాంతాలు భక్తజన సందోహంతో కళకళలా డాయి. ప్రత్యేక అలంకరణలు, ఆకట్టుకునే కార్యక్రమాలతో వినాయకుని స్వాగతం నిర్వహించడంతో స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు. ఫ్యాబ్ టీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని ప్రతిమ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. యువత ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పరిసర ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా శ్రీ సిద్ధి వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఫ్యాబ్ టీం అధ్యక్షుడు సూర్యకిరణ్, ఉపాధ్యక్షుడు శివకుమార్, రాజు (ప్రధాన కార్యదర్శి) , సంతోష్, శివరాం (సంయుక్త కార్యదర్శులు) , మోహన్, సాయికుమార్ యాదవ్, శుభోద్ తదితరులు, ఖజాంచి ధనరాజ్, ముఖ్య సలహాదారు నాగరాజ్ పాల్గొన్నారు. 27 ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయాన్ని మరింత వైభవంగా ముందుకు తీసుకెళ్తూ, భక్తి--సామాజిక ఐక్యతకు ప్రతీకగా ఫ్యాబ్ టీం నిర్వహిస్తున్న వినాయక ఉత్సవాలు స్థానికంగా ప్రత్యేక గుర్తింపు పొందుతున్నాయి.



# గణేష్ నిమజ్జన ప్రాంతాల్లో ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8 ( ప్రభాత ఉదయం)**

గణేష్ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా పకడ్బందీగా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మధు మోహన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నదీ అగ్రహారం, బీచుపల్లి వద్ద గల గణేష్ నిమజ్జన ప్రాంతాలను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగ రావు తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేశ్ నిమజ్జన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు,ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాల్లో పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్, లైటింగ్, రహదారులు, బారికేడింగ్, పార్కింగ్, భద్రతా చర్యలు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. నదీ తీర ప్రాంతాల్లో భక్తుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరగకుండా అవసరమైన రక్షణ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అలాగే ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల రాకపోకలు, పార్కింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. గణేష్ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా మున్సిపల్ కమిషనర్, ఇంజనీరింగ్ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,పోలీస్ మరియు ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రతి ఏర్పాటును క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి, నిమజ్జనానికి ముందే అన్ని పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సాక్షిగా మహిళా ఎమ్మెల్యేలపై దాడికి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

**గద్వాలలో బి ఆర్ ఎస్ భారీ ర్యాలీ, ధర్నా**

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8 (ప్రభాత ఉదయం)**




తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు, ప్రభుత్వం వ్యవహరించిన తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం గద్వాల జిల్లా కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్. కేశవ్ నాయకత్వంలో పార్టీ శ్రేణులు, మహిళలతో కలిసి వైయస్సార్ చౌక్ నుండి అంబేద్కర్ చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, రోడ్డుపై బైటాయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... అసెంబ్లీ సాక్షిగా బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సునీత లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రా రెడ్డిల పట్ల ప్రభుత్వం మరియు పోలీసులు ప్రవర్తించిన తీరు ఖండించదగినదని పేర్కొన్నారు. ప్రజల తరఫున కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేయడం ప్రతిపక్షంగా తమ బాధ్యత అని, ప్రశ్నిస్తే ప్రభుత్వం ఉలిక్కిపడటం దారుణమని మండిపడ్డారు. నల్లచీర ధరించి నిరసన తెలిపిన మహిళా ఎమ్మెల్యేల చీరను పట్టుకుని లాగడం, గొంతు పట్టుకుని అడ్డుకోవడం సభ్య సమాజం తలదించుకునే చర్య అని విమర్శించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఎన్నడూ జరగని విధంగా మహిళా ప్రజాప్రతినిధులపై దాడులు జరగడం బాధాకరమని, ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు, మహిళా ఎమ్మెల్యేలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కలేరని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే వరకు దీకా పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు బాసు శ్యామల, పద్మ వెంకటేశ్వర రెడ్డి, నాగర్ దొడ్డి వెంకట్రాములు, జి.రాఘవేంద్ర రెడ్డి, కౌన్సిలర్లు పులిపాటి వెంకటేష్, కమ్మరి సునీత రాము, లత రామకృష్ణ, చిత్తరి మంజుల రాణి కిరణ్, చంటన్న, టీఎన్ఆర్ జగదీష్, గువ్వల గోపాల్, నరసింహులు, దుబన్న, మోహన్ యాదవ్, సర్పంచులు సాకి డేవిడ్, సత్యాన్న, కోటేష్, శ్రీనివాస్ గౌడ్, మోనేష్ మారోజు, పటేల్ జనార్ధన్ రెడ్డి, ఉప సర్పంచ్ బాసు గోపాల్, వెంకటేష్ నాయుడు, లక్ష్మీకాంత్ రెడ్డి, సి.కే.రంగన్న, రాజారెడ్డి, బీచుపల్లి, గంజిపేట రాజు, చక్రధర్ రెడ్డి, జాంపల్లి భరత్ సింహారెడ్డి, అల్లపాడు ప్రతాప్, సోమశేఖర్ రెడ్డి, వీరారెడ్డి, బోయలగూడెం నాగరాజు, రాజు నాయుడు, రాజశేఖర్, శ్రీరాములు, ముని, నాగరాజు, శివ, రాముడు, నరసింహులు, శ్రీను, యు.తిరుమలేష్, మాలిక్, రాము, సిద్దు, తిమ్మన్న, రవి తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ వ్యాఖ్యలతో భగ్గుమన్న కాంగ్రెస్

**నంగునూర్, సెప్టెంబర్ 08(ప్రభాత ఉదయం)**

అసెంబ్లీ స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ నంగునూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. మండలంలోని రాంపూర్ ఎక్స్‌రోడ్ వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తాతా మధుసూదన్ దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఎంసి సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ .రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న అసెంబ్లీ స్పీకర్‌పై బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ఎమ్మెల్సీ అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగ పదవులకు, వాటిలో ఉన్న వ్యక్తులకు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని పేర్కొన్నారు. అసెంబ్లీ వంటి అత్యున్నత ప్రజాస్వామ్య వేదికకు సంబంధించిన అంశాల్లో ప్రజాప్రతినిధులు సంయమనం పాటించాలని, హుందాగా వ్యవహరించాలని కాంగ్రెస్ నాయకులు సూచించారు. రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తి స్పీకర్‌పై ఈ విధంగా వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాపోల్. రాజ్ బహుదూర్ రెడ్డి, డీసీసీ జనరల్ సెక్రెటరీ రంగు అశోక్, ఏఎంసి డైరెక్టర్లు ఎండీ ఇమ్రాన్, గొట్టం రంగారెడ్డి, తిప్పని రాజేశ్వర్, జీవన్ నాయక్,ప్రభాకర్,చేర్యాల కృష్ణా, పాక్స్ డైరెక్టర్ కరెడ్ల వెంకట్ రెడ్డి, కాటం. కనకయ్య, వల్లద్రి రవీందర్ రెడ్డి పదిరే శ్యామ్ రెడ్డి,పిల్లి మహేష్, బర్రె సంతోష్ రెడ్డి,బోజు రాములు, గడ్డం కరుణాకర్ రెడ్డి,నాయిని సంపత్ రెడ్డి, మాదే మహేష్ జిన్నా సంపత్ రెడ్డి నంగునూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వెండికొండ సిద్ధేశ్వర స్వామికి అభిషేకం చేసిన బిజెపి రాజేంద్రనగర్ ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి

**శంషాబాద్, సెప్టెంబర్ 8 ( ప్రభాత ఉదయం)**


సిద్దేశ్వర స్వామికి పూజలు చేస్తున్న తోకల శ్రీనివాస్ రెడ్డి

శంషాబాద్ లోని సిద్దులగుట్ట స్వామివారి జాతరలి సందర్భంగా రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి , స్థానిక బీజేపీ నాయకులు ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపాలిటీ , మండలంలోని ముఖ్య నాయకులు దేవాలయ కమిటీ సభ్యులు ముఖ్యులు నందీశ్వర్ పంతులు, బతుకు శ్రీనివాస్ యాదవ్ ,జగ్జీవన్ రెడ్డి ,కమలమ్మ ,వీరేందర్ రెడ్డి ,ధన్పాల్ రెడ్డి ,బండి శ్రీకాంత్ యాదవ్ ,నర్సింగ్ ముదిరాజ్, హర్షిత్ రెడ్డి, సిద్దు ముదిరాజ్, శివారెడ్డి, గిరి, శ్రీకాంత్ ప్రేమ్ కుమార్ గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.




# జిల్లాలో ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8 (ప్రభాత ఉదయం)**

గద్వాల జిల్లా సమీకృత కలెక్టరేట్ ప్రాంగణంలో వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో 'ఉల్లాస్' (నవభారత్ సాక్షరతా కార్యక్రమం కింద అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అక్షరాస్యత ప్రాముఖ్యత మరియు ఉల్లాస్ పథకంపై ప్రత్యేక అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్ కర్రెప్ప మాట్లాడుతూ...నిరక్షరాస్యతను నిర్మూలించి, ప్రతి పౌరుడికి మౌలిక, డిజిటల్ మరియు ఆర్థిక అక్షరాస్యతను అందించడమే 'ఉల్లాస్' ముఖ్య ఉద్దేశమని తెలిపారు. చదువుకు వయస్సుతో నిమిత్తం లేదని, ప్రతి ఒక్కరూ అక్షరాస్యులుగా మారి సమాజ పురోగతికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్లు కర్రెప్ప, ప్రసాద్, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్( బి ఎస్ జి) కార్యదర్శి జి ప్రశాంతకుమార్, స్కౌట్ మాస్టర్ కృష్ణకుమార్, ఎస్ టి హాస్టల్ వార్డెన్ పవన్ కుమార్ పాల్గొనగా, మెప్మా తరఫున ఏడిఎంసి జి .వెంకటేశ్వర్లు, కో-ఆర్డినేటర్ ఎం డి నిజాముద్దీన్, టి మహాలక్ష్మి , మెప్మా రిసోర్స్ పర్సన్స్ పెద్ద సంఖ్యలో పాల్గొని అవగాహన ర్యాలీని విజయవంతం చేశారు.

# గద్వాలలో గణేష్ ఆగమనం జోరు

**పోటాపోటీగా ప్రదర్శనలు**

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8 (ప్రభాత ఉదయం)**



గణపతి నిమజ్జనం అంటే.. వెలుగులు జిగేల్‌మంటాయి.. డీజే సౌండ్‌లతో దద్దరిల్లుతాయి.. బ్యాండ్ బాజాలు కాలు కదిపేలా చేస్తాయి.. రంగురంగుల పేపర్లు గాల్లో నుంచి ఎగిరిపడుతుంటాయి.. ఉత్సాహంతో యువత కేరింతలు ఆకట్టుకుంటాయి.. గణపతి బప్పా మోరియా.. అంటూ నినాదాలతో భక్తిభావం వెల్లివిరిస్తుంది.. కానీ, ఇదంతా ఇప్పుడు గణపతి స్వాగతోత్సవాల్లోనూ కనిపిస్తున్నది. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో వినాయక చవితి ఉత్సవాల సందడి అంబరాన్నంటాయి. బొజ్జ గణపయ్య ఆగమన వేడుకలు (గణేష్ ఆగమనం) గద్వాల పట్టణంలో ఉత్సాహపూరిత వాతావరణంలో సాగుతున్నాయి. వివిధ యూత్ అసోసియేషన్లు, ఉత్సవ సమితుల ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలను మండపాలకు తరలించే క్రమంలో నిర్వహించిన ఊరేగింపులు అట్టహాసంగా సాగుతున్నాయి. పట్టణంలోని వీధుల గుండా సాగిన ఈ ప్రదర్శనలు ఒకదానికొకటి పోటాపోటీగా సాగాయి. డీజే మోతలు, డప్పు చప్పుళ్లు, తీన్‌మార్ డాన్సులు, కలర్‌ఫుల్ బాణసంచా కాల్పుల నడుమ యువత ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ విగ్రహాలను ఊరేగించారు. కళాకారుల ప్రదర్శనలు, భక్తుల కోలాహలంతో గద్వాల పురవీధులన్నీ ఆధ్యాత్మిక శోభతో నిండిపోయాయి. గణేశ్ ఆగమనంతో పట్టణ ప్రజల్లో పండుగకు ముందే పండుగ వాతావరణం నెలకొంది. ఖర్చు ఎక్కువైనా పర్లేదు.. కానీ తగ్గేదేలే అంటున్నారు. రెట్టించిన ఉత్సాహంతో గణపతులకు వెల్‌కమ్ చెబుతున్నారు.

# పటాన్‌చెరులో కదం తొక్కిన గులాబీ మహిళా విభాగం

**శాంతియుత నిరసనను అడ్డుకున్న కాంగ్రెస్ శ్రేణులు.**

**తిరగబడిన బిఆర్ఎస్ కార్యకర్తలు..**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి యాదమ్మ మహిపాల్ రెడ్డి నేతృత్వంలో భారీ నిరసన**

**వేలాదిగా తరలివచ్చిన బిఆర్ఎస్ శ్రేణులు**

**రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి త్వరలోనే చరమగీతం**

**పటాన్ చెరు, సెప్టెంబర్ 8( ప్రభాత ఉదయం)**



తెలంగాణ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన దాడిని నిరసిస్తూ పటాన్చెరు పట్టణ వేదికగా బిఆర్ఎస్ మహిళా శ్రేణులు భారీ ఆందోళన చేపట్టాయి. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయన సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి నేతృత్వంలో పెద్ద సంఖ్యలో మహిళా కార్యకర్తలు, బిఆర్ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై మహిళా నాయకులు, కార్యకర్తలు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమను కాంగ్రెస్ శ్రేణులు అడ్డుకునేందుకు ప్రయత్నించాయని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. బిఆర్ఎస్ మహిళా శాసన సభ్యురాళ్లపై దాడి సిగ్గుచేటు అంటూ మహిళా శ్రేణులు నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. మహిళల పట్ల దురుసుగా వ్యవహరించిన ప్రభుత్వ తీరును ప్రజలు గమనిస్తున్నారని, ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును ఎవరూ అడ్డుకోలేరని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్ధంగా..రాజ్యాంగం ఇచ్చిన హక్కుకు అనుగుణంగా తమ పార్టీ కార్యకర్తలు నాయకులతో కలిసి శాంతియుత నిరసన కార్యక్రమం చేపడుతుంటే అధికార కాంగ్రెస్ పార్టీ అడ్డుకునేందుకు ప్రయత్నం చేయడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని దానిని సైతం అనగదొక్కేందుకు ప్రయత్నిస్తే తరిమికొడతామని ఆమె హెచ్చరించారు. శాసనసభ సమావేశాలకు వెళ్తున్న బిఆర్ఎస్ పార్టీ మహిళా శాసనసభ్యులపై పోలీసులు దాడి చేయడం ప్రజాస్వామ్యానికే మచ్చ అని అన్నారు. ఈ అంశంపై చర్యలు తీసుకోవాల్సిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. తిరిగి బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధి పై కేసులు నమోదు చేయడం సిగ్గుచేటని అన్నారు. తెలంగాణ ఆడబిడ్డలకు పోరాటాలు కొత్త కాదని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చరమగీతం పాడేంతవరకు నిరంతర పోరాటాలు చేస్తూనే ఉంటామని వారు హెచ్చరించారు.పటాన్ చెరు గడ్డపై గులాబీ మహిళా దండు భారీగా కదలడంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు మార్మోగాయి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, నిరంతరం పోరాటం చేస్తామని బీఆర్ఎస్ శ్రేణులు స్పష్టం చేశాయి. ఇది ప్రజాస్వామ్యాన్ని కాపాడే పోరాటం మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడే పోరాటం. దురహంకార ప్రభుత్వానికి త్వరలోనే చరమగీతం పాడుతాం అని బిఆర్ఎస్ నాయకులు, మహిళా కార్యకర్తలు హెచ్చరించారు





## 1000 రోజుల కాంగ్రెస్ వైఫల్య పాలనలో దోచుకోవడం, దాచుకోవడంపైనే ధ్యాస: బిఆర్ఎస్ నేతలు

**కాంగ్రెస్ వైఫల్యాలపై అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పణ**

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8 ( ప్రభాత ఉదయం)**

కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల వైఫల్య పాలనకు నిరసనగా బీఅర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం గద్వాల జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గద్వాలలోని పాత బస్టాండ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ బీఅర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం గత 7 రోజులుగా నిర్వహించిన నిరసన కార్యక్రమాలపై మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జీ బాసు హన్మంతు నాయుడు మాట్లాడుతూ..ఆరు గ్యారంటీలు, అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు బాసు శ్యామల, పద్మ వెంకటేశ్వర రెడ్డి, నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, జి.రాఘవేంద్ర రెడ్డి, కౌన్సిలర్లు చిత్తరి మంజుల రాణి కిరణ్, కమ్మరి సునీత రాము, లత రామకృష్ణ, పులిపాటి వెంకటేష్, చంటన్న, టిఎన్ఆర్ జగదీష్, గువ్వల గోపాల్, దుబన్న, నరసింహులు, మోహన్ యాదవ్, సర్పంచులు సాకి డేవిడ్, సత్యాన్న, ఉప సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్, 8 (ప్రభాత ఉదయం):**

కరీంనగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని నవ భారత సాక్షరత కార్యక్రమం--ఉల్లాస్ ఫోర్ట్‌నైట్ వేడుకల్లో భాగంగా కరీంనగర్‌లోని సప్తగిరి కాలనీ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులలో అక్షరాస్యత, విద్య ప్రాధాన్యతపై అవగాహన కల్పించేందుకు అవగాహన ర్యాలీ ,విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని తగ్గించాలనే ఉద్దేశంతో విద్యార్థులకు క్లాత్ బ్యాగులను పంపిణీలి చేశారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ చాక్లెట్లను పంపిణీ చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న అతిథులను సత్కరించడంతో పాటు, వ్యాసరచన పోటీల నిర్వహణలో సహకరించిన ఉపాధ్యాయులు, సిబ్బందిని కూడా అభినందించారు. విద్య, అక్షరాస్యత వ్యక్తిగత అభివృద్ధికి మాత్రమే కాకుండా సమాజ పురోగతికి కూడా ఎంతో అవసరమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మైదం శివకాంత్ పటేల్, బట్టు వినోద్, ఐత సూరజ్, సీనియర్ సభ్యుడు సింగం రాజు పాల్గొని విద్యార్థులను అభినందించారు.వయోజన విద్య, జిల్లా విద్యాశాఖ, ఎస్.ఇ. ఆర్. పి-డి.ఆర్.-డి.ఎ . ఎం.ఇ. పి.ఎం.ఎ .కరీంనగర్ వారి సహకారంతో విజయవంతంగా నిర్వహించబడింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.విద్యతో సాధికారత -- అక్షరాస్యతతో సమాజాభివృద్ధి అనే సందేశంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



## రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుపై ఆశాభావం.. కీసరలో రాష్ట్ర రెడ్డి సంఘాల సమీక్ష సమావేశం

**రెడ్డి జేఏసీ అధ్యక్షులు అప్పమ్మగారి రాంరెడ్డి**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 8 (ప్రభాత ఉదయం)**

రాష్ట్ర రెడ్డి సంఘాలు, రెడ్డి జేఏసీ, రెడ్డి ఐక్య వేదిక, రెడ్డి జాగృతి, రెడ్డి సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో కీసరలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ 8న ఇందిరా పార్క్ వద్ద నిర్వహించ తలపెట్టిన ధర్నాను రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు విరమించిన నేపథ్యంలో భవిష్యత్ కార్యాచరణ, ప్రభుత్వ హామీల అమలుపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా రెడ్డి జేఏసీ అధ్యక్షులు అప్పమ్మగారి రాంరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుని రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. రెడ్డి సంఘాల తరఫున చేపట్టిన కార్యక్రమాలపై, భవిష్యత్‌లో అనుసరించాల్సిన కార్యాచరణపై నాయకులు సమీక్షించారు. రెడ్డి సమాజానికి సంబంధించిన సమస్యలు, సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యా--ఆర్థిక అభివృద్ధి తదితర అంశాలపై కూడా సమావేశంలో చర్చించినట్లు నాయకులు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలును నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన సందర్భాల్లో సంఘటితంగా ముందుకు సాగాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో గోపు జైపాల్ రెడ్డి, ఏనుగు సంతోష్ రెడ్డి, పైళ్ల హరినాథ్ రెడ్డి, బుట్టెంగారి మాధవరెడ్డి, చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి, సింగిరెడ్డి రాంరెడ్డి, చందుపట్ల వెంకట్ రెడ్డి, రేసు లక్ష్మారెడ్డి, తుమ్మల మధుకర్ రెడ్డి, కంచర్ల మధుసూదన్ రెడ్డి, నీరుడుదయాకర్ రెడ్డి, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, రాజా రెడ్డి, నారెడ్డి రవీందర్ రెడ్డి, పల్లె మోహన్ రెడ్డి, నర్సింహారెడ్డి, కర్ణాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రుద్ర రెడ్డి, దయాకర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాధికా రెడ్డి, పుష్పలత రెడ్డి, పోరెడ్డి కవితా రెడ్డి తదితర రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు. “ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి” ధర్నాను తాత్కాలికంగా విరమించినప్పటికీ, రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు విషయంలో ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని నాయకులు ఆకాంక్షించారు. హామీ అమలు దిశగా ప్రభుత్వం ముందుకు వస్తే సహకరిస్తామని, లేని పక్షంలో భవిష్యత్ కార్యాచరణపై మరోసారి సమావేశమై నిర్ణయం తీసుకుంటామని నాయకులు పేర్కొన్నారు.




## వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్--2027లో పాల్గొనాలని రంగారెడ్డి జిల్లా యువతకు ఆహ్వానం

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8 (ప్రభాత ఉదయం)**

భారతదేశాన్ని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే దిశగా యువత ఆలోచనలు, నూతన ఆవిష్కరణలు, సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మై భారత్ నిర్వహిస్తున్న వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ --2027లో రంగారెడ్డి జిల్లా యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని అధికారులు పిలుపునిచ్చారు. ఎంపికైన యువతకు భారత ప్రధానమంత్రి సమక్షంలో తమ ఆలోచనలను, అభిప్రాయాలను వివరించే అవకాశం లభిస్తుంది.హైదరాబాద్‌లోని పి ఐ బి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మై భారత్ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ అన్వేష్ చింతాల కార్యక్రమ వివరాలను వెల్లడిస్తూ యువత విస్తృతంగా పాల్గొనాలని కోరారు. యూత్ సర్వీసెస్ జాయింట్ డైరెక్టర్ వేణుగోపాల్ రావు కూడా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. 2026 ఆగస్టు 17 నాటికి 15 నుంచి 29 సంవత్సరాల వయస్సు కలిగిన యువత పాల్గొనాలని సూచించారు.



## దళిత స్పీకర్‌పై వ్యాఖ్యలను ఖండిస్తూ పటాన్‌చెరులో కాంగ్రెస్ నిరసన

**బిఆర్ఎస్ ఎమ్మెల్సీని తక్షణమే సస్పెండ్ చేయాలి: కాట సుధా శ్రీనివాస్ గౌడ్**

**పటాన్‌చెరు , సెప్టెంబర్ 8 (ప్రభాత ఉదయం)**

దళిత స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ చేసిన అహంకారపూరిత, అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పటాన్‌చెరులో నిరసన ర్యాలీ నిర్వహించారు. పటాన్‌చెరు డివిజన్‌లోని గాంధీ విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ వైఖరిని ఖండిస్తూ నినాదాలు చేశారు. కాట సుధా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న దళిత స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. ప్రజాప్రతినిధులు హుందాతనంతో వ్యవహరిస్తూ రాజ్యాంగ విలువలను గౌరవించాలని సూచించారు. దళిత స్పీకర్‌ను అవమానించేలా వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆయనను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.రాజ్యాంగ పదవులకు, ప్రజాస్వామ్య వ్యవస్థకు గౌరవం ఉండేలా ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన, మహిళా నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శిశు సంక్షేమ శాఖ రంగారెడ్డి జిల్లాలో 9వ జాతీయ పోషణ మాసం అంశం ఆవిష్కరణ:

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8(ప్రభాత ఉదయం)**



జిల్లా సంక్షేమ శాఖ అదికారి మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో 9వ జాతీయ పోషణ మాసం-2026 కార్యక్రమాల నిర్వహణలో భాగంగా, మంగళవారం అదనపు జిల్లా కలెక్టర్ కిరణ్మయి రంగారెడ్డి జిల్లా చేతుల మీదుగా పోషణ మాసం అంశము ఆవిష్కరించారు.సెప్టెంబర్ 9వ తేదీ నుండి అక్టోబర్ 8వ తేదీ వరకు నిర్వహించనున్న 9వ జాతీయ పోషణ మాసం సందర్భంగా జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం, ఆరోగ్యం, బాలల సమగ్ర అభివృద్ధిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నారు.ఈ ఏడాది పోషణ మాసం ప్రధాన అంశం “మన అంగన్వాడీ.... మన బాధ్యత” అనే అంశంతో కార్యక్రమాలను నిర్వహించ నున్నారు. చిన్నారులకు పోషకాహారంతో పాటు ప్రారంభ విద్యను అందించడం, ఆటలు, సంభాషణ , వివిధ కార్యకలాపాల ద్వారా పిల్లల అభ్యాసాన్ని ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు చేపట్టనున్నారు.అలాగే తల్లులు , పిల్లలకు ఆరోగ్యకరమైన, సమతుల్యమైన, వైవిధ్యమైన ఆహారం అందించడం, అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పోషకమైన వేడి వంటకాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించనున్నారు.అదనపు జిల్లా కలెక్టర్ కిరణ్మయిమాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రధాన అంశాల పై అవగాహన కలిపించాలని తెలిపారు.ఆహార వైవిధ్యం, తగినంత ప్రోటీన్, అంగన్వాడీ కేంద్రాలలో వేడి వేడి వండిన తాజా భోజనం సామాజిక యాజమాన్యం , జవాబుదారీతనం

**బాల్య వికాసం కోసం పోషకాహారం ప్రారంభ ప్రేరణ**

ప్రధాన మంత్రి మాతృ వందన యోజన మాతృ ఆరోగ్యం కోసం నగదు బదిలీ జిల్లా సంక్షేమ అధికారి జి. శాంతి మాట్లాడుతూ...ఆహార వైవిధ్యం, తగినంత ప్రోటీన్: సమతుల్య పోషణ మరియు ప్రోటీన్ తీసుకోవడాన్ని ప్రోత్సహించడం.వేడివేడి తాజా వండిన భోజనం: అంగన్వాడీ కేంద్రాలలో తాజా, విభిన్నమైన భోజనాన్ని అందించడాన్ని ప్రోత్సహించడం. సామాజిక యాజమాన్యం మరియు జవాబుదారీతనం అంగన్వాడీ నిర్వహణ కమిటీల ద్వారా భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం.పోషణ ప్రారంభ ప్రేరణ బాల్యదశ అభివృద్ధికి అభ్యసనకు మద్దతు ఇవ్వడం వంటి కార్యక్రమాలు ప్రతి అంగన్వాడీ కేంద్రం, ప్రాజెక్టులలో జరపాలని తెలిపారు.




## సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్‌ను విజయవంతం చేద్దాం

**రంగారెడ్డి జిల్లా నుండి 10 వేల మందిని తరలింపునకు ఏర్పాట్లు**

**రంగారెడ్డి జిల్లా చైర్మన్ కన్వీనర్లు ఊటు యశ్వంత్ డాక్టర్ రామారావు**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8 ( ప్రభాత ఉదయం)**

రాష్ట్ర ఉద్యోగ జేఏసీ పిలుపు మేరకు సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్ ప్రోగ్రాం ను విజయవంతం చేయడానికి ఈరోజు రంగారెడ్డి జిల్లా తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ ఊటు యశ్వంత్ కన్వీనర్ డాక్టర్ రామారావ్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా లోని ఇబ్రహీంపట్నం డివిజన్, కందుకూరు డివిజన్, రాజేందర్ నగర్ డివిజన్ లలో అనేక కార్యాలయాలకి వెళ్లి ఉద్యోగస్తులతో సమావేశాలు ఏర్పాటు చేసి చలో హైదరాబాద్ కు సమాయత్తం చేయడం జరిగింది. ఉద్యోగస్తులు అందరు 10న చలో హైదరాబాద్ కు అందరు తరలి రావడానికి సిద్ధం గా ఉన్నారని ఉద్యోగస్తులలో మంచి స్పందన కనపడుతుందని, మరియు ఈ జిల్లా నుండి 10వేల మందికి పైగా తరలించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తూ జిల్లా లోని ప్రతి డివిజన్ స్థాయిలలో ఉద్యోగస్థులు టీచర్స్, పెన్షనర్స్ తో సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది.రంగారెడ్డి జిల్లా తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ ఊటు యశ్వంత్, కన్వీనర్ డాక్టర్ రామారావు, టీఎన్జీవో సెక్రటరీ శ్రీనివాస్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం కార్యదర్శి శ్రీనేష్ కుమార్ నోరి, శాంతిశ్రీ, గోపాల్ నాయక్, వెంకటప్ప, నాగార్జున, నూతనకంటి వెంకట్, శ్రీనివాస్ , టీచర్స్ యూనియన్ నాయకులు ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. “RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608